


# సినిమా-బజార్

www.cinemaabazar.com
Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 16- డిసెంబర్- 2024







RAMBABU MEDIA HOUSE
Complete Cinema Package

POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

WITH BEST PRICE

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI



# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 16- డిసెంబర్- 2024


## పది రోజుల్లోనే రూ.1,292 కోట్ల వసూళ్లు..!



అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప 2: ది రూల్ సినిమా వసూళ్లలో రికార్డులు సృష్టిస్తోంది. 10 రోజుల్లోనే రూ.1,292 కోట్ల వసూళ్లు సాధించిన ఈ చిత్రం బాలీవుడ్‌లో రూ.507.50 కోట్లు రాబట్టింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమా, హిందీతో పాటు పలు భాషల్లో విడుదలైంది. 2024లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. రష్మిక మందాన, ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం, 2021లో వచ్చిన పుష్పకు సీక్వెల్.

## విడుదల-2 థియేటర్ ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా : హీరో విజయ్ సేతుపతి



విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందిన విడుదల-2 డిసెంబరు 20న విడుదల కానుంది. తెలుగు హక్కులను శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు సొంతం చేసుకున్నారు. విజయ్ సేతుపతి మాట్లాడుతూ, "తెలుగు ప్రేక్షకుల మద్దతు గొప్పది, ఈ చిత్రం థియేటర్ అనుభూతికి తగినదిగా ఉంటుంది" అన్నారు.ఇళయరాజా సంగీతం, పీటర్ హెయిన్ ఫైట్లు చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాత రామారావు తెలిపారు. నటి మంజు వారియర్ ఈ చిత్రాన్ని తన కెరీర్‌లో ప్రత్యేకమైంది అని అభివర్ణించారు.

## లావణ్య త్రిపాఠి కొత్త చిత్రం 'సతీ లీలావతి'



నటి లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న చిత్రం సతీ లీలావతి అనౌన్స్ అయింది. భీమిలీ కబడ్డీ జట్టు ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రాన్ని దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మిస్తున్నారు. లావణ్య పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 15న టైటిల్ అనౌన్స్ చేసి, ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిక్కీ జె. మేయర్ సంగీతం అందించనున్న ఈ చిత్రానికి బినేంద్ర మీనన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా, కోసనం విఠల్ ఆర్ట్ డైరెక్టర్‌గా, సతీష్ సూర్య ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. డిఫరెంట్ కథాంశంతో లావణ్య మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.



## డైరెక్టర్సే నాకు గురువులు

### - మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ







మ్యూజిక్ డైరెక్టర్ అజయ్ అరసాడ చిన్ననాటి నుంచి వీణ వాయనతో సంగీతంపై ఆసక్తి పెంచుకున్నారు. వైజాగ్‌లో పుట్టి గీతం యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 2011-2018 మధ్య టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేశారు. ఉద్యోగం మానేసి షార్ట్ ఫిల్మ్స్ ద్వారా అనుభవం పెంపొందించుకున్నారు. జగన్నాటకం సినిమాతో సినీ రంగంలోకి అడుగు పెట్టారు. గూఢచారి, క్షీరసాగర మథనం వంటి సినిమాలకు పనిచేశారు. మిస్సింగ్ సినిమాలో బీజీఎం బిట్ వినడంతో నిర్మాత బన్నీవాస్‌గారి ద్వారా ఆయ్ సినిమాలో అవకాశం దక్కింది. కామెడీ మూవీలో బీజీఎం చేయడం పెద్ద సవాలుగా భావించినా, సినిమా విజయంతో ఆనందపడ్డారు. ఇటీవల వికటకవి వెబ్ సిరీస్‌కు సంగీతం అందించారు. డైరెక్టర్ ప్రదీప్ మద్దాల దిశానిర్దేశంలో మూడు ఎపిసోడ్‌లు మొదట, తర్వాత మరిన్ని పూర్తి చేశారు. వికటకవి పని చేయడం తమకు డిఫరెంట్ అనుభవమని చెప్పారు. దేవిశ్రీ ప్రసాద్‌ను తన స్ఫూర్తిగా భావిస్తారు. ప్రస్తుతం త్రీ రోజెస్ సీజన్ 2తో పాటు ఆహాలో రెండు వెబ్ సిరీస్‌ల కోసం పని చేస్తున్నారు. ఇంకా కొన్ని సినిమాల చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.



www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 16- డిసెంబర్- 2024


